# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

## డిప్లొమా కోర్సుల ప్రవేశము కొరకు వెబ్ కౌన్సిలింగ్

## అభ్యర్థులకు సూచనలు

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో మరియు విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం డిప్లొమా కోర్సులకు మరియు మూడు సంవత్సరముల వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సునకు 2012-13 విద్యా సంవత్సరంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడినవి. అభ్యర్థుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తరువాత గ్రేడ్ పాయింట్ ఆవరేజ్‌ను (GPA) అనుసరించి, అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి ఈ క్రింది పట్టికలో సూచించిన తేదీలలో, వారికి అనుకూలమైన ఏ వెబ్ కౌన్సిలింగ్ కేంద్రములోనైనా ఒరిజినల్ సర్టిఫికేట్లతో [(1) యస్.యస్.సి హాల్ టికెట్, (2) యస్.యస్.సి మార్కుల మెమో, (3) ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన పాఠశాల నుండి చదివిన స్టడీ సర్టిఫికేట్లు, (4) యస్.యస్.సి టీసి, (5) కుల ధృవీకరణ పత్రము, (6) ఆదాయ ధృవీకరణ పత్రము (ఇ.బి.సి), (బి.సి), (యస్.సి.) (యస్.టి)] హాజరు కావలెనని వార్తా పత్రికలలో ప్రకటించబడినది.

| తేదీ మరియు వారము | వర్గము | గ్రేడ్ పాయింట్ యావరేజ్ (GPA) | | |
|---|---|---|---|---|
| | | ఆంధ్రా విశ్వవిద్యాలయ పరిధి | ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధి | శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయ పరిధి |
| 31-07-2012 మంగళవారము | అందరూ | 9.8 GPA నుండి 9.0 వరకు | 10.0 GPA నుండి 9.5 వరకు | 10.0 GPA నుండి 9.2 వరకు |
| 01-08-2012 బుధవారము | అందరూ | 8.8 GPA నుండి 8.3 వరకు | 9.3 GPA | 9.0 GPA నుండి 8.8 వరకు |
| 02-08-2012 గురువారము | బి.సి (ఎ) | 8.2 GPA నుండి 7.7 వరకు | 9.2 GPA నుండి 9.0 వరకు | 8.7 GPA నుండి 8.5 వరకు |
| | బి.సి (బి) | 8.2 GPA నుండి 7.5 వరకు | 9.2 GPA | 8.7 GPA |
| | బి.సి (సి) | 8.2 GPA నుండి 5.7 వరకు | 9.2 GPA నుండి 6.7 వరకు | 7.8 GPA నుండి 6.3 వరకు |
| | బి.సి (డి) | 8.2 GPA | 9.2 GPA | 8.7 GPA నుండి 8.5 వరకు |
| | బి.సి (ఇ) | 8.2 GPA నుండి 6.7 వరకు | 9.2 GPA నుండి 8.7 వరకు | 8.7 GPA నుండి 8.5 వరకు |
| | ఎస్.సి. | 8.2 GPA నుండి 7.8 వరకు | 9.2 GPA | 8.7 GPA నుండి 8.5 వరకు |
| | ఎస్.టి. | 8.2 GPA నుండి 7.8 వరకు | 9.2 GPA | 8.7 GPA నుండి 8.3 వరకు |

**వెబ్ కౌన్సిలింగ్ కేంద్రాలు మరియు ఫోన్ నంబర్లు:**

1. వ్యవసాయ విశ్వవిద్యాలయ సెంట్రల్ లైబ్రరీ, రాజేంద్రనగర్, హైదరాబాద్. (Ph.Nos 8790828469, 8790814469)
2. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, జగిత్యాల, కరీంనగర్ జిల్లా. (Ph.Nos. 9866225187, 9441067569)
3. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, వరంగల్. (Ph.Nos. 9573299000, 7893534789)
4. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, తిరుపతి, చిత్తూర్ జిల్లా. (Ph.Nos. 9440675200, 8374068693)
5. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, నంద్యాల, కర్నూల్ జిల్లా. (Ph.Nos. 9447652784, 9908802200)
6. వ్యవసాయ కళాశాల, బాపట్ల, గుంటూరు జిల్లా. (Ph.Nos. 9441080987, 9346244435)
7. వ్యవసాయ కళాశాల, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా. (Ph.Nos. 9885135718, 9298204522)
8. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా. (Ph.Nos. 9440887450, 7386335699)
9. పశువైద్య కళాశాల, ప్రొద్దుటూరు, కడప జిల్లా. (Ph.Nos. 9246922315, 9394501213)
10. పశువైద్య కళాశాల, గన్నవరం, కృష్ణా జిల్లా. (Ph.Nos. 9951964666, 9440150519)

1. పైన పేర్కొన్న వెబ్ కౌన్సిలింగ్ కేంద్రాలలో మూడు కౌంటర్లు ఉంటాయి. వెబ్ కౌన్సిలింగ్ సెంటర్ వారు మీకు అన్ని విషయములను ముందుగా వివరిస్తారు మరియు సహాయం చేస్తారు.

## కౌంటర్ నెం.1

ముందుగా అభ్యర్థులు కౌంటర్ నెం.1కు వెళ్ళాలి. అక్కడ 2012 మరియు 2011లో 10వ తరగతి పాసైన వారు పదవ తరగతి మార్కుల లిస్ట్, మరియు చదివిన పాఠశాల నుండి బదిలీ సర్టిఫికేట్ (TC) మా సిబ్బందికి చూపించాలి. దాని ప్రకారంగా కంప్యూటరీకరణ చేయబడిన లిస్ట్‌లో వివరాలు చూసి, మా విశ్వవిద్యాలయ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారని నిర్ధారణ తరువాత రిజిష్టర్‌లో సంతకము చేయించుకొని అన్ని వివరములతో కూడిన ఒక ఆప్షన్ ఫారం (Option form) ఇస్తారు. దీనిపై మా సిబ్బంది సంతకము కూడా ఉంటుంది. 2010 మరియు అంతకు ముందు సంవత్సరము 10వ తరగతి పాసైన అభ్యర్థులు ఎక్కడయినా పై చదువుల కోసం చేరి ఉంటే, 10వ తరగతి (S.S.C) బదిలీ సర్టిఫికేట్ (TC), అది లేని యెడల, అట్టి పై చదువులకు సంబంధించిన పరీక్షల్లో ఫెయిల్ అయినట్లు నిర్ధారణ పత్రము లేదా దానికి సమానమైన సర్టిఫికేట్ చూపించాలి. లేదా అటువంటి అభ్యర్థులను రిజిస్ట్రేషన్ చేయడం వీలుకాదు.

## కౌంటర్ నెం.2

ఈ కౌంటరులో, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్ (10వ తరగతి పాస్ సర్టిఫికేట్ మరియు హాల్‌టికెట్, స్టడీ సర్టిఫికేట్, 10వ తరగతి బదిలీ సర్టిఫికేట్ పరిశీలించి అభ్యర్థి దగ్గర ఉన్న ఆప్షన్ ఫారంలో పరిశీలించినట్లు ధృవీకరించి సంతకము చేసి ఫారమును తిరిగి అభ్యర్థికి ఇస్తారు.

అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రములను (బి.సి. / ఎస్.సి. / ఎస్.టి) ఆయా కేంద్ర జిల్లాలకు సంబంధించిన సోషల్ వెల్ఫేర్ అధికారులు (Social Welfare Officers) అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రములను వెరిఫై చేసి, ధృవీకరించి, ఒక నకలు కాపీ (xerox copy) పై ధృవీకరించబడినది అని సంతకము చేసి ఇస్తారు.

కౌన్సిలింగ్ సమయములో చూపించవలసిన ఒరిజినల్ ధృవ పత్రములు:

ప్రవేశం కొరకు ధరఖాస్తు చేసిన అభ్యర్థులు కౌన్సిలింగ్ సమయంలో దరఖాస్తుతో పాటు ఈ దిగువ పేర్కొనబడిన ధృవ పత్రముల ఒరిజినల్స్‌ను చూపించాలి.

i) బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు జారీచేసిన పదవతరగతి పాస్ సర్టిఫికెట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రము.

ii) వెనకబడిన తరగతులు, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన వారైతే, అందుకు సంబంధించిన సామాజిక స్థాయి ధృవీకరణ పత్రం.

iii) దరఖాస్తు ఫారంలో 13వ కాలమ్‌కు అవసరమైన స్టడీ సర్టిఫికెట్స్ (గుర్తింపు పొందిన విద్యా సంస్థలో వేరు వేరుగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యా సంస్థల అధిపతులు నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రం)

iv) పదవ తరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం

v) ఆదాయ ధృవీకరణ పత్రం

పైన పేర్కొనిన ఒరిజినల్ ధృవ పత్రములలో ఏదైనా చూపించలేని యడల అట్టి అభ్యర్థి తదుపరి కౌన్సిలింగ్ ప్రక్రియ నుండి తొలగించబడును.

**కౌంటర్ నెం.3**

అభ్యర్థులకు ఈ కౌంటరు చాలా ముఖ్యమైనది.

- అభ్యర్థులు ఎంపికలను (options) పూరించుటకు ముందు ఆప్షన్ ఫారంతో ఇవ్వబడిన కాలేజ్ కోడ్, కోర్సు కోడ్‌లను జాగ్రత్తగా చదువుకోవాలి.
- అభ్యర్థి ఆరు (6) నుండి పది (10) క్యారక్టర్ల నిడివి గల passwordను create చేసుకోవాలి. ఆ password ద్వారా మాత్రమే options పూరించటం జరుగుతుంది .
- కాలేజ్ కోడ్, కోర్సు కోడ్‌లను మీకు కావలసిన క్రమంలో వ్రాసి సిద్ధంగా ఉంచుకోవాలి.
- కంప్యూటరు దగ్గరకు అభ్యర్థి వెళ్ళగానే, అక్కడి సహాయ సిబ్బంది యస్.యస్.సి హాల్‌టికెట్ నంబరు సహాయంతో అభ్యర్థి వివరాలుగల షీటును తెరుస్తారు. అప్పుడు అభ్యర్థి తను తయారు చేసుకొన్న password feed చేస్తే, నింపడానికి అనువుగా ఉండే option form ఉండే screen వస్తుంది.
- అప్పుడు అభ్యర్థి ఎంచుకున్న option లను computer లో మా సిబ్బంది సహాయంతో feed చేస్తారు. అభ్యర్థి తను నింపిన option form ను జాగ్రత్తగా verify చేసుకొని తను చెప్పిన విధంగానే కంప్యూటర్లో నింపారా లేదా పరిశీలించుకొని తన అంగీకారాన్ని తెలియజేయాలి.

అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్స్‌ను మాత్రమే ఫైనల్‌గా పరిగణిస్తారు. ఈ కౌంటర్‌లో పై విధంగా పరిగణించిన ఆప్షన్స్‌ను కంప్యూటరులో ఫ్రీజ్ (freeze) చేస్తారు.

ఒకసారి ఫ్రీజ్ చేసిన తరువాత options మళ్ళీ మార్పు చేసుకోవడానికి వీలుకాదు. కంప్యూటర్ అంగీకరించదు.

(అందుచేత జాగ్రత్తగా ఆలోచించి ఆప్షన్‌ను ఇవ్వాలి. వెబ్ కౌన్సిలింగ్ సెంటర్లలలో 5 నుండి 10 వరకు కంప్యూటర్లు ఉంటాయి. ఈ కంప్యూటర్‌లలో అభ్యర్థులు ఇచ్చిన optionsను పదిలపరుస్తారు.

ఈ విధంగా ఫ్రీజ్ చేసిన అనంతరము, అట్టి ఆప్షన్ ఫారంను కంప్యూటర్ నుండి మా సిబ్బంది డౌన్‌లోడ్ చేసి, అభ్యర్థితో మరియు తల్లిదండ్రులు / సంరక్షకునితో సంతకము చేయిస్తారు. ఒక కాపీని ఆఫీస్ రికార్డ్ కొరకు మా సిబ్బంది తీసుకుంటారు. మరో కాపీని అభ్యర్థికి ఇస్తారు. ఆ కాపీలో, వెబ్ కౌన్సిలింగ్ సిబ్బంది సంతకం ఉంటుంది. **దీనితో వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ముగుస్తుంది.**

2. అభ్యర్థుల ఆప్షన్స్ ఆధారంగా, గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ (GPA) ప్రాతిపదికపై రాష్ట్రపతి ఆర్డర్‌ను (Presidential Order) అనుసరించి, రిజర్వేషన్స్ రూల్స్ ప్రకారంగా సీట్లు కేటాయించబడుతాయి. అభ్యర్థులు, కౌన్సిలింగ్ అయిన మూడు / నాలుగు రోజుల తరువాత యూనివర్సిటీ వెబ్‌సైట్ చూడాలి. అభ్యర్థుల సీట్లు కేటాయించబడినట్లయితే, కళాశాల మరియు కోర్సుల వివరాలతో కూడిన సీట్ కేటాయింపు లెటరును www.angrau.net నుండి డౌన్‌లోడ్ (download) చేసికొని, సంబంధిత కళాశాలకు నిర్దేశించిన తేదీలోపల వెళ్ళి, ఒరిజినల్ సర్టిఫికేట్స్‌ను ఇచ్చి, ఫీజులను చెల్లించాలి. నిర్దేశించిన ఆఖరు తేదీలోపల కాలేజీలో రిపోర్ట్ చేయకపోతే కేటాయించబడిన సీటు రద్దు (cancel) అవుతుంది. కళాశాలలో చేరిన తరువాత అభ్యర్థులు సీటు కేటాయింపు లెటరును స్కాలర్‌షిప్‌కై దరఖాస్తు చేసుకొనుటకు జాగ్రత్తపరచుకోవలెను.

మొదటి దశ కౌన్సిలింగ్ తరువాత, ఒకవేళ ఖాళీలు ఉంటే, మలిదశ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. దీని కొరకు మళ్ళీ నోటిఫికేషన్ వెలువడుతుంది.

**(డా॥ కె.వి.ఎస్.మీనాకుమారి)**

**రిజిస్ట్రారు**